క్లుప్తంగా

మహాసభలను జయప్రదం చేయాలి

భువనగిరి టౌన్ : సంగారెడ్డిలోని అంబేద్కర్ భవన్‌లో సెప్టెంబర్ 1న బ్యాక్వర్డ్ అండ్ మైనార్టీ కమ్యూనిటీ ఎంప్లాయీస్ ఫెడరేషన్ 11వ రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయాలని ఆ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు బట్టి చేన్నయ్య పిలుపునిచ్చారు. సోమవారం అంబేద్కర్ విగ్రహం వద్ద మహాసభల పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఓబీసీ కులగణన చేయకపోవడం రాజ్యాంగ విరుద్ధమన్నారు. కార్యక్రమంలో శంకర్, శివలింగం పాల్గొన్నారు.

చెక్కు అందజేత

వలిగొండ : మండలంలోని మొగిలిపాకకు చెందిన పన్నాల నర్సిరెడ్డి అనారోగ్యానికి గురి కావడంతో ఆయనకు ఆస్పత్రి ఖర్చుల నిమిత్తం ముందస్తుగా మంజూరు అయిన లక్ష రూపాయల చెక్కును స్థానిక ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి సోమవారం బాధితుడికి అందజేశారు. ఈ కార్యక్రమంలో మామిడి సత్తిరెడ్డి, ముద్దసాని జయసింహారెడ్డి, పబ్బు ఎల్లయ్య, జడిగె వెంకన్న, సత్యం పాల్గొన్నారు.

పార్టీకి ద్రోహం చేసిన వారిని సస్పెండ్ చేయాలి

భువనగిరి రూరల్ : పార్టీకి ద్రోహం చేసిన వ్యక్తిపై చర్యలు తీసుకోవాలని సోమవారం భువనగిరి మండలం కూనూరు గ్రామ కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డిని కోరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామానికి చెందిన నాగయ్య బీఆర్ఎస్, బీజేపీలకు కాంగ్రెస్ పార్టీకి ద్రోహం చేస్తున్నాడని ఆరోపించారు. కార్యక్రమంలో బుషిగంపల అశోక్, పాశం యాదగిరి, పాశం శివానంద్, ఎండి ఖాజావి ుయా, శంకర్, వడి నాగరాజు, పాల్గొన్నారు.

మచ్చ చంద్రమౌళి గౌడ్‌కు ఘన నివాళి

బొమ్మలరామారం : ఆలేరు మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్, దివంగత నాయకులు మచ్చ చంద్రమౌళి గౌడ్ జయంతిని సోమవారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా చంద్రమౌళి గౌడ్ విగ్రహానికి పూల మాల వేసి కేక్ కట్ చేసి పండ్లు పంపిణీ చేశారు కార్యక్రమంలో మాజీ ఎంపీపీ చిమ్ముల సుధీర్ రెడ్డి, మచ్చ శ్రీనివాస్ గౌడ్, మచ్చ బల్‌రామ్ గౌడ్, మల్లా గౌడ్, శ్రీదేవి చంద్రమౌళి గౌడ్, ప్రీతమ్ గౌడ్, చంద్రమౌళి, రంగారామా గౌడ్, పాల్గొన్నారు.

గవర్నర్ దృష్టికి చౌటుప్పల్ సమస్యలు



గవర్నర్‌కు వినతిపత్రం ఇస్తున్న రంజిత్‌కుమార్

చౌటుప్పల్ : చౌటుప్పల్ మున్సిపాలిటీతోపాటుగా మండలంలో నెలకొన్న సమస్యల పరిష్కారానికి ప్రత్యేక చొరవతీసుకోవాలని మున్సిపాలిటీ పరిధిలోని లింగోజిగూడెం గ్రామానికి చెందిన సామాజిక కార్యకర్త పంతంగి రంజిత్‌కుమార్ రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్‌వర్మను కోరారు. ఈ మేరకు సోమవారం హైదరాబాద్‌లోని రాజ్‌భవన్‌కు వెళ్లి గవర్నర్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. నిరుద్యోగం, కులవృత్తుల సంక్షోభం, పరిశ్రమల కాలుష్యం, వంటి సమస్యలను ప్రస్తావించారు. ట్రిపుల్ ఆర్ నిర్మాణం త్వరలోనే ప్రారంభం అవుతున్నందున ఈ ప్రాంతంలో ఐటీ పరిశ్రమలు, విద్యాసంస్థలను నెలకొల్పించాలని కోరారు.

ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డికి వినతి

చౌటుప్పల్ : సమస్యలు పరిష్కరించాలని కోరుతూ పట్టణ కేంద్రానికి చెందిన పలువురు మైనార్టీ నాయకులు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డిని కోరారు. ఈ మేరకు హైదరాబాద్‌లోని ఆయన నివాసానికి వెళ్లి సోమవారం వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో ఎలిమినేటి మాధవరెడ్డి షాదీ ఖానా మాజీ చైర్మన్‌లు ఎండి.ఎజాస్‌పాషు, ఎండి. రహీంషరీఫ్, నాయకులు ఖమ్రుద్దీన్ పాల్గొన్నారు.

పేదల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

భూదాన్‌పోచంపల్లి : పేద ప్రజల సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తుందని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తడక వెంకటేశం, పట్టణ అధ్యక్షుడు భారత లవకుమార్ అన్నారు. సోమవారం పట్టణ కేంద్రంలో పోచంపల్లికి చెందిన 12మంది బాధితులకు సీఎం సహాయనిధి నుంచి మంజూరైన రూ.3లక్షల చెక్కులను బాధిత కుటుంబాలకు అందజేశారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు భోగ భానుమతివిష్ణు, మోటె రజితరాజు, సీత సుధాకర్, గునిగంటి వెంకటేష్, కుక్క కుమార్, కడవేరు వెంకటేశం, మెరుగు శశికళ పాల్గొన్నారు.

అప్రమత్తంగా ఉండాలి

రామన్నపేట : గంజాయి వంటి మాదక ద్రవ్యాల ప్రభావం పిల్లలపై పడకుండా తల్లిదండ్రులు అప్రమత్తంగా ఉండాలని ఎస్ఐ మల్లయ్య తెలిపారు. సోమవారం మండల కేంద్రంలోని ప్రధాన కూడలిలో మాదక ద్రవ్యాల వాడకం వల్ల కలిగే దుష్పరిణామాలు, సైబర్‌నేరాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో పోలీస్‌సిబ్బంది శ్రీకాంత్‌గౌడ్, అస్మత్, రమేష్, లింగస్వామి ఆటో యూనియన్ నాయకులు పాల్గొన్నారు.

అలరించిన గోపిక, శ్రీకృష్ణులు

'సాక్షి' ఆహ్వానానికి విశేష స్పందన వచ్చింది. శ్రీ కృష్ణ జన్మాష్టమిని పురస్కరించుకుని చిన్నారులను గోపికలు, శ్రీ కృష్ణుడిగా అలంకరించి పంపించాలని తల్లిదండ్రులను కోరగా తమ బుజ్జాయిలను అందంగా ముస్తాబు చేసి ఫొటోలను వాట్సప్ చేశారు. చిన్నారులు ఆయా వేషధారణలో అలరించారు.



కర్రె సాన్విక,వెల్లంకి
బిక్కి అన్వికృతి, గోకారం
చేతరాశి మహా శ్రీ, బుజిలాపురం
ఐశ్వర్య, పరిణితి, చక్రేష్, వలిగొండ
ఖమ్మంపాటి ప్రణయ్, దుబ్బాక
కుకుదాల అర్జున్ రెడ్డి, రామన్నపేట
రుచిర్‌రెడ్డి, భువనగిరి
ఎం.పునిత్, మోత్కూర్
అక్షయరెడ్డి, భువనగిరి
దీక్షిత్, వెల్లంకి
రిత్విక్, వెల్లంకి
సుర్వి వీమ శ్రీ, రామన్నపేట
కూరెళ్ల శ్రీని, మోత్కూర్
వంగరి అక్షర, భూదాన్‌పోచంపల్లి
సాగర్ల రిత్విక్, సాగర్ల ప్రజ్ఞా, వెల్లంకి
బొమ్మగాని దీక్షిత, తుర్కలశాపురం
తలారి రిత్విక్, వెల్లంకి
రొయ్యల వెన్నెల, గుండాల
సాయిఅక్షర, ఆత్మకూర్(ఎం)
సాకేత భార్గవ్, జనగాం
లిశాంత్, పాలడుగు
అహన, భువనగిరి
ఎం. అభినవ్, రామన్నపేట
ప్రణీత, ఓంప్రకాశ్, మోత్కూర్
రసజ్ఞ, భూదాన్‌పోచంపల్లి
వేద, పాలడుగు
శ్రీయన్, పాలడుగు
నిహిరారెడ్డి, మోత్కూరు
జి.దేవాన్ష్, రాజపేట
హార్దిక్ వర్మ, భువనగిరి
తనుష్ వర్మ, భువనగిరి
లౌకిక్, వలిగొండ
శ్రేయన్ష్ గౌతమ్, మోత్కూర్,
జతిన్, జీవాన్ష్, మోత్కూర్
శివాన్స్, మోత్కూర్
బన్ను, మోత్కూర్
ఏలె రోహిత్, సంస్థాన్ నారాయణపురం
అద్విక, సన్నిక, సాయి ప్రణవ్,యస్విత, గుండ్లపల్లి
జెల్ల స్నిగ్ధ, వెల్వర్తి
తనిష్క, మౌర్య, మను, బొల్లెపల్లి
ఆపిల్ గౌడ్, సంస్థాన్ నారాయణపురం,
క్రిష్టాన్ష్, మోత్కూరు
దేవాన్షిక్ రెడ్డి, గుజ్జ
గుర్రం విహాన్ష్, పల్లెర్ల
రేగోటి సహర్ష్, రహీంఖాన్ పేట
అంబటి రాఘవేందర్, ఆత్మకూరు(ఎం)
అల్లంశెట్టి శ్రేయాన్వి, పాచిల్ల
అందం వేదాన్ష్ రెడ్డి, నూనె గూడెం
అందం వైష్ణిక, నూనెగూడెం
దుడుక దేవాన్ష్, మరిపడిగా
మౌనిక, ఐశ్వర్య, భువనగిరి
బిక్కి శ్రీనిష్ గౌడ్, గోకారం

గ్రామాల అభివృద్ధే ప్రభుత్వ ధ్యేయం

- ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య

యాదగిరిగుట్ట రూరల్: గ్రామాలను అభివృద్ధి పథంలో నడిపించడమే ప్రభుత్వ ధ్యేయమని ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య అన్నారు. మండలంలోని చిన్న గౌరాయపల్లి గ్రామంలో వాటర్ ప్లాంట్‌ను సోమవారం ఆయన ప్రారంభించి మాట్లాడారు. చిన్న గౌరాయపల్లి గ్రామాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తామన్నారు. అనంతరం గ్రామాభివృద్ధికి తోడ్పడాలని గ్రామస్తులు విప్ అయిలయ్యకు వినతి పత్రాన్ని అందజేశారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ చీర శ్రీశైలం, అనురాధ పాల్గొన్నారు.

సద్వినియోగం చేసుకోవాలి

ఆత్మకూరు(ఎం): మహిళలు కుట్టు శిక్షణను సద్వినియోగం చేసుకుని ఆర్థికంగా బలోపేతం కావాలని ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య అన్నారు. సోమవారం మండలంలోని పల్లెర్లలో తొంభై రోజుల పాటు కన్‌స్ట్రక్షన్ ఇండస్ట్రీ డెవలప్‌మెంట్(



మాట్లాడుతున్న ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య

సీఐడీసీ) కౌన్సిల్ సౌజన్యంతో తెలంగాణ భవన, ఇతర నిర్మాణ కార్మికుల సంక్షేమ మండలి(టీబీఓసీడబ్ల్యూబ్ల్యూబీ) ఆధ్వర్యంలో ఉచిత కుట్టు శిక్షణ పొందిన మహిళలకు ఉచితంగా కుట్టు మిషన్‌లను అందచేసిన అనంతరం మాట్లాడారు. అనంతరం పల్లెర్లలో 50 మందికి, తుక్కాపురంలో 45 మంది మహిళలకు కుట్టు మిషన్‌లను పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఇండస్ట్రీ డెవలప్‌మెంట్ కౌన్సిల్ కన్వీనర్ వేణు జిల్లాల శేఖర్‌రెడ్డి పాల్గొన్నారు.

వైభవంగా సాయిబాబా ఆలయ వార్షికోత్సవాలు

ఆత్మకూరు(ఎం): ఆత్మకూరు(ఎం) మండల కేంద్రంలో శ్రీసాయిబాబా ఆలయ 19వ వార్షికోత్సవాలను సోమవారం వైభవంగా నిర్వహించుకున్నారు.ఈ సందర్భంగా పురోహితులు చంద్రశేఖరశాస్త్రి ఆధ్వర్యంలో ఉదయం కాకడ హారతి, పుణ్యాహవచనం, కంకణధారణం, గణపతి, నవ గ్రహ రుద్ర హోమములు, మధ్యాహ్నం ఆరగింపు, మధ్యాహ్న హారతి, సాయంత్రం సంధ్యా హారతి తదితర పూజా కార్యక్రమాలు నిర్వహించారు. మాజీ జెడ్పీటీసీ కోడూరి నరేందర్ రెడ్డి జన్మది మహోత్సవంను పురస్కరించుకుని మోటకొండూరు మండలం కొండాపురం గ్రామానికి చెందిన బాశెట్టి నాగమణి-సత్యనారాయణ దంపతులు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. వేడుకల్లో దేవాలయ కమిటీ చైర్మన్ కోడూరి ప్రవీణ-మధుసూదన్‌రెడ్డితో పాటు



అన్నదానం నిర్వహిస్తున్న భక్తులు

పీఏసీఎస్ చైర్మన్ జిల్లాల శేఖర్‌రెడ్డి, మాజీ జెడ్పీటీసీలు కొడిత్యాల నరేందర్ గుప్తా, పూర్ణచందర్ రాజు, మాజీ సర్పంచ్ జన్నాయకోడె నగేష్, మాజీ ఎంపీటీసీ యాస కవిత, యాస లక్ష్మారెడ్డి, బీసు చందర్ గౌడ్, పాల్గొన్నారు.

'ఆప్టమస్' వల్లే చేపలు చనిపోయాయి

- ఫ్యాక్టరీ ఎదుట మత్స్యకారుల ఆందోళన

బొమ్మలరామారం : మండలంలోని రామలింగంపల్లి గ్రామానికి చెందిన మత్స్యకారులు సోమవారం ఆప్టమస్ ఫ్యాక్టరీ యాజమాన్యంపై చర్య తీసుకోవాలని పలువరు మత్స్య కార సంఘం నాయకులు డిమాండ్ చేశారు. రంగాపూర్ చెరువులో చేపలు మృతి చెందడానికి కారణం ఆక్టోపస్ ఫ్యాక్టరేననే ఆరోపిస్తూ సోమవారం ఆ ఫ్యాక్టరీ ఎదుట ధర్నా నిర్వహించారు.భూ గర్భ జలాలను విషతుల్యం చేస్తున్న ఫ్యాక్టరీలపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. కార్యక్రమంలో మత్స్య సహకార సంఘం నాయకులు యంజాల సత్యానారయణబండ్ల అంజయ్య, జంగయయ, సత్యానారయణ, కృష్ణ, ప్రజా సంఘాల కన్వీనర్ మైలారం జంగయ్య, నరేష్, బీమరి రాజు, మల్లేష్ పాల్గొన్నారు.

ఇసుక తరలిస్తే సహించం

గుండాల : గ్రామీణ ప్రాంతాలలోని బిక్కేరు వాగులో ఇసుకను తరలిస్తే సహించేది లేదని కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి యాదగిరి అన్నారు. సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ భారీ వర్షాలు లేక భూగర్భ జలాలు అడుగంటిపోయి సాగు తగ్గిందని చెప్పారు. వాగులలో ఇసుక తరలిస్తే పంట పొలాలు బీడు భూములుగా మారే ప్రమాదం ఉందని అన్నారు.

నూతన భవనం నిర్మించాలి

ఆలేరురూరల్ : ఎస్సీ హాస్టల్ నూతన భవనం నిర్మించాలని కోరుతూ ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సోమవారం ఆలేరు పట్టణ కేంద్రంలోని స్థానిక ఎస్సీ హాస్టల్ వసతి గృహాలను సందర్శించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు చింతల శివ మాట్లాడుతూ ఎస్సీ హాస్టల్ వసతి గృహం శిథిల్యావస్థలో చేరిందన్నారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు చింతల శివ, కార్యదర్శి ఎల్.రాజు, కాసులు నరేష్ పాల్గొన్నారు.

శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు

శ్రీకృష్ణ జన్మాష్టమిని సోమవారం జిల్లా వ్యాప్తంగా ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఆలయాల్లో పూజలు నిర్వహించారు. సాయంత్రం ఉట్లు కొట్టే కార్యక్రమంలో యువకులు ఉత్సాహంగా పాల్గొన్నారు. చిన్నారులు గోపికలు, శ్రీకృష్ణుడి వేషధారణలో అలరించారు. - సాక్షి, నెట్‌వర్క్



రామన్నపేట: వివేకానంద హైస్కూల్లో గోపికలు, చిన్నికృష్ణుడి వేషధారణలో చిన్నారులు



భువనగిరి : ఉట్టికొడుతున్న సీఐ సురేశ్‌కుమార్



నారాయణపురం: ఉట్లు కొడుతున్న యువకులు



మోత్కూరు : శ్రీకృష్ణుడు, గోపిక వేషధారణలో..



మోటకొండూరులో ..